## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 276 బుధవారం 07-05-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 2 వెల : 5 రూ/.


## జైష్-ఎ-మహమ్మద్ క్యాంపులపై భారత్ మెరుపు దాడి

### మసూద్ అజార్ కుటుంబం హతం!



**తొవ్వ ,డెస్క్ మే 07:** భారత్ పై దాడులు చేసిన ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ మంగళవారం అర్ధరాత్రి చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ ' దాయాధి పాకిస్తాన్ దేశంలో వణుకు పుట్టిస్తోంది. భావల్పూర్ లోని జైష్-ఎ-మహమ్మద్, కేంద్రంగా ఉన్న లష్కర్ -ఎ-తొయిబా క్యాంపులపై ఇండియన్ వైమానిక దళాలు జరిపిన దాడుల్లో దాదాపు 90 మంది ఉగ్ర వాదులు హతమైనట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. ముఖ్యంగా బవహల్పూర్ జైష్-ఎ-మహమ్మద్ క్యాంపులపై జరిపిన ఎయిర్ స్ట్రైక్ లో ఆ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులు 10 మందితో పాటు అతని సోదరి కూడా మరణించినట్లుగా తెలుస్తోంది. మృతుల్లో మసూద్ అజార్ కూడా ఉన్నాడా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.మారని పాక్ బుద్ధి.. ఉగ్రవాదులకు పరామర్శ భారత మిస్సైళ్ల దాడుల్లో గాయపడ్డ జైషే మహ్మద్ ఉగ్రవాదులను పాకిస్తాన్ సీనియర్ ఆర్మీ ఆఫీసర్ పరామర్శించారు. ఆస్పత్రికి వెళ్లి వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. దీన్ని బట్టి ఉగ్రవాదులకు పాకిస్తాన్ ప్రభుత్వం అండదండలు ఉన్నాయనిఈ ఘటనతర్వాత మరింతరుజువు అయ్యాయి



# సిందూరమే.. సంహారమై

## 80 మంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టిన భారత్?

'చున్ చున్ కే మారేంగే (ఏరి ఏరి మరీ చంపుతాం).. 'షోలే' సినిమాలో ధర్మేంద్ర డైలాగ్ ఇది! పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకుంటామంటూ కొద్ది రోజుల కిందట కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ఇదే చెప్పారు! ఆయన అన్నట్లుగానే.. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఏరి ఏరి మరీ లష్కరే తాయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్ర స్థావరాలు, ప్రధాన కార్యాలయాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది! సరిహద్దు దాటకుండానే.. క్షిపణులు, బాంబుల వర్షం కురిపించింది! ఉగ్ర శిబిరాలు, స్థావరాలను నేలమట్టం చేసింది! కరుడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజహర్‌ను మళ్లీ కోలుకోలేకుండా చావు దెబ్బ కొట్టింది! 'దాడుల్లో నేను కూడా చచ్చిపోతే బాగుండు' అని అతడు అన్నాడంటే వాటి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు! నిజానికి, బుధవారం సాయంత్రం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ ఉంటుందని ప్రకటించారు కానీ.. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాతే అసలైన ప్రతీకారానికి శ్రీకారం చుట్టేశారు! ఈ దాడులకు భారత సైన్యం పెట్టిన పేరు 'ఆపరేషన్ సిందూర్'! పహల్గాంలో భార్యల కళ్లెదుటే భర్తలను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపి.. వారి సిందూరాలను ఉగ్రవాదులు రక్తంతో తుడిచేసిన సంగతి తెలిసిందే! తమ భర్తతోపాటు తమనూ చంపేయాలని ప్రాధేయపడితే.. 'వెళ్లి మోదీకి చెప్పుకో పో' అంటూ వదిలేశారు! అప్పట్లో చెరిగిపోయిన వారి సిందూరమే ఇప్పుడు మృత్యు క్షిపణిగా మారి ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడింది! వాళ్లు వెళ్లి మోదీకి చెప్పలేదు కానీ.. మోదీ రణ గర్జన ప్రపంచమంతా ప్రతిధ్వనించింది! గతానికి భిన్నంగా వీడియోలు, ఫొటోలు, సైనిక ఫుటేజీల రూపంలో తమ ప్రతీకార దాడుల తీవ్రత ప్రపంచం మొత్తానికి తెలిసేలా భారత్ చేసింది.

- పహల్గాంకు ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'
- పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ క్షిపణి దాడులు
- లష్కరే తాయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ప్రధాన కార్యాలయాలు
- సహా ఉగ్ర శిబిరాలు నేలమట్టం
- వీటిలోనే కసబ్, డేవిడ్ హెడ్లీ తదితరులకు ఉగ్ర శిక్షణ
- వాటి శిక్షణ, కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలన్నీ ధ్వంసం
- మృతుల్లో మసూద్ అజహర్ కుటుంబ సభ్యులు, అనుచరులు
- మరిన్ని దాడుల్ని అడ్డుకోవడానికే సైనిక చర్య: విక్రమ్ మిస్రీ

అనుంగు అనుచరులు మరో నలుగురు ఉండడం గమనార్హం. 'ఆపరేషన్ సిందూర్' పేరిట మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడులకు భారత సైన్యం శ్రీకారం చుట్టింది. దాదాపు 1.05 గంటల నుంచి 1.30 గంటల వరకూ అంటే.. 25 నిమిషాలపాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. లష్కరే తాయిబా ఆత్మాహుతి బాంబర్ల కీలక శిక్షణ శిబిరమైన కోట్లీలోని అబ్బాస్ టెర్రరిస్టు క్యాంపుపై రాత్రి 1.04 గంటలకు తొలుత క్షిపణి దాడి చేసింది. ఏ సమయంలోనైనా ఇక్కడ 50 మందికిపైగా ఉగ్రవాదులు ఉంటారని చెబుతారు. ఆ వెంటనే, లష్కరే తాయిబా ప్రధాన కార్యాలయం, అతి పెద్ద ఉగ్రవాద శిక్షణ శిబిరమైన మురుద్కేలోని స్థావరంపై 1.06 గంటల నుంచి 1.10 గంటల వరకూ వరుస దాడులు చేసి పూర్తిస్థాయిలో ధ్వంసం చేశారు. ఆ తర్వాత.. ఉగ్ర ప్రణాళికలు, శిక్షణకు కీలకమైన బహవల్పూర్‌లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయాన్నిబీ సరిహద్దు ఉగ్రవాద చొరబాట్లకు శిక్షణ, సహకారం అందించే సియాల్ కోట్‌లోని ఉగ్రవాద స్థావరాన్ని నేలమట్టం చేసింది. అనంతరం, ఉగ్ర శిక్షణ, ఆయుధ నిల్వ, చొరబాట్లకు కీలకమైన ముజఫరాబాద్, భింబర్‌బీ చాక్ అమ్రు, గుల్పూర్‌లోని స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. చివరిగా.. సమీప భవిష్యత్తులోనూ ఉగ్రవాద దాడులు చేయకుండా నిలువరించడమే ధ్యేయంగా మురుద్కేలోని లష్కరే తాయిబా ప్రత్యామ్నాయ స్థావరాన్ని ధ్వంసం చేసింది. సర్జాల్ జిల్లా తెహ్రా కలాన్‌లోని ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జైషే మహ్మద్ తన కమ్యూనికేషన్ కేంద్రాన్ని రహస్యంగా నిర్వహి స్తోంది. అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి దానిని నేలమట్టం చేసింది. జమ్ము కశ్మీరులోకి చొరబడే ఉగ్ర వాదులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేసే హై ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ వ్యవస్థ ఇక్కడ ఉంటుంది. దాడుల్లో దానిని మొత్తాన్ని ధ్వంసం చేసింది. మిలటరీ గ్రేడ్ కమ్యూనికేషన్ పరికరాలు, లాంగ్ రేంజ్ అల్ట్రా సెట్లు, డిజిటల్ మొబైల్ రేడియోలు తదితరాలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి.

### కచ్చితంగా.. గురి తప్పకుండా...

ఎక్కడా గురి తప్పకుండా పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపైనే మన సైన్యం దాడులు చేసింది. మిలటరీ స్థావరాలు, పౌరులపై ప్రభావం చూపకుండా అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసింది. దాడులు చేసిన అరగంటకే సైన్యం ఈ మేరకు ప్రకటన చేసింది. అనంతరం బుధవారం మధ్యాహ్నం ఆర్మీ కార్ప్స్ సిగ్నల్స్‌కు చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన తీరును వివరించారు. తొమ్మిది లక్ష్యాలపై తాము ఎందుకు గురి పెట్టాల్సి వచ్చిందో కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. సియాల్‌కోట్‌లోని సర్జల్, మెహమూనా జోయా స్థావరం (హిజ్బుల్), మురుద్కేలోని మర్కజ్ తాయిబా (లష్కరే), బహవల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లా (జైషే మహ్మద్), పీవోకేలోని సవాయి నాలా, ముజఫరాబాద్‌లో సైడ్నా బిలాల్, కోట్లీలోని గుల్పూర్, అబ్బాస్, బింభర్‌లోని బర్నాలా



శిబిరాలను ధ్వంసం చేశామని ఆమె మ్యాప్‌ల ఆధారంగా వివరించారు. సంబంధిత ప్రదేశాల చిత్రాలను విడుదల చేశారు. ఉగ్రవాద శిబిరాల్లోని ఒక శిబిరంలో ముంబై దాడులకు పాల్పడిన అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ పొందారని తెలిపారు. భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న జైషే, లష్కర్, హిజ్బుల్ ఉగ్రవాదులను నిర్మూలించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉగ్ర దాడులను నిలువరించడం, భవిష్యత్తులో జరగ కుండా అడ్డుకోవడం అనివార్యంగా మారిందని, అందుకే, బాధ్యతాయుతంగా, తదుపరి ఉద్రిక్తతలకు తావు లేకుండా, దెబ్బకు దెబ్బ అన్న తీరులో దాడులు చేశామని విక్రమ్ మిస్రి వివరించారు.

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ సర్వీసు మరో ఏడాది పొడిగింపు



న్యూఢిల్లీ: సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు కేంద్రం పొడిగించింది. కొత్త సీబీఐ డెరెక్టర్ విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని మరో ఏడాది కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నియామకానికి అపాయింట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 1986 కర్ణాటక బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్ రెండేళ్ల కాలపరిమితి మే 24వ తేదీతో ముగియాల్సి ఉంది. కొత్త సీబీఐ బాస్ ఎన్నిక కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ వారం మొదట్లో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. మోదీ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, సీజేఐ సంజీవ్ ఖన్నా పాల్గొన్నారు. అయితే ఈ సమావేశంలో సీబీఐ కొత్త చీఫ్ విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ప్రవీణ్ సూద్ 1986లో ఐపీఎస్‌లో చేరారు. 1989లో మైసూరులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత బళ్లారి, రాయచూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా సేవలందించారు. అనంతరం బంగళూరు డీసీపీగా పనిచేశారు. 1999 నుంచి మూడేళ్ల పాటు మారిషస్‌లో డిప్యుటేషన్ మీద పనిచేశారు.

## రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి : కేంద్ర హెూం శాఖ

### దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీ పెంపు

#### ఆలయాలకు ముఖ్య నగరాల్లో విస్తృత తనిఖీలు



**తొవ్వ ,డెస్క్ ,ఏప్రిల్ 07:** దాయాధి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం విరుచుకుపడిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. పోలీసులు, రక్షణ శాఖ వర్గాలతో సమన్వయం చేసుకొని ముందుకుసాగాలని ప్రజలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని యూపీ డీజీపీ సూచించారు.

**సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

మరోవైపు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు. సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు, బంకర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జమ్మూలోని భారత సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. సీఎం ఒమర్ అబ్దుల్లాతో కశ్మీర్‌లో పరిస్థితిపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని భద్రతా చర్యలు కల్పించాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

**కేంద్ర హెూమ్ శాఖ అత్యవసర సమావేశం**

అటు 'ఆపరేషన్ సిందూర్ ' నేపథ్యంలో పాక్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అత్యవసరంగా సమావేశమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన భేటీలో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు పాల్గొన్నారు. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్', అనంతర పరిణామాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర హెూంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. దేశంలో అంతర్గత భద్రతను సమీక్షించిన అమిత్ షా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతర నిఘా అవసరమని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌తో స్విస్ రాయబారి భేటీ



**హైదరాబాద్, మే 6:**

సీఎం రేవంత్‌రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి మాయా తిస్సాఫీ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తిస్సాఫీ వెంట సీఎంను కలిసిన వారిలో ఎంపీ రఘువీర్, రీజనల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ, సీఎంఓ అధికారి అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పార్టీ కోసం కోట్లు ఖర్చు పెట్టాం....

- ఇవాళ వచ్చి పదవి అహంకారం చూపిస్తే ఎలా - ఖమ్మం కాంగ్రెస్ లో కుమ్ములాటలు
- మంత్రి తుమ్మల తీరు పై తిరగబడ్డ సొంత కాంగ్రెస్ నేతలు





**తొవ్వ ,ఖమ్మం ,మే 07:** కాంగ్రెస్ పార్టీలో జెండా మోసి అధికారంలోకి తీసుకొచ్చిన నేతలకు లేని గౌరవం కొత్త గా పార్టీలోకి వచ్చి పదవులు అనుభవించే వారికీ దక్కుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు , బుధవారం సాక్షాత్తు రాష్ట్ర మంత్రి తుమ్మల తీరుపై సొంత పార్టీ నేతలే తిరగబడ్డారు . వివరాల్లోకి వెళితే ఖమ్మంలో కాంగ్రెస్ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాగ పాత కాంగ్రెస్ నాయకులను గౌరవించడం లేదని, మైనారిటీలను పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తంచేస్తూ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు తుమ్మల మాట్లాడి వెళ్ళిపోతాడు.. ఆయన తీరుతో పార్టీకి నష్టం వాటిల్లు తుందని బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులుమంత్రి తుమ్మల తీరుపై పై కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరికలు చేశారు కార్యకర్తల అసహనం తో ఉండటం తో ఏమిచేయాలో తెలియక పార్టీ నేతలు మిన్నకుండిపోయారు






## మరిపెడలో ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన



**తొవ్వ, డోర్నకల్ ప్రతినిధి, మే 7**

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం మరిపెడ లో ఘనంగా జరిగింది. వేద పండితులు నందిగామ జనార్ధన చార్యులు ఆద్వర్యంలో గణపతి పూజ, పుణ్య హవచనం, బ్రహ్మం గారి ఆరాధన మహోత్సవం చేశారు. కలియుగంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాల జ్ఞానం ప్రసిద్ధి చెందింది అన్నారు. కార్యక్రమంలో దాసరోజు రమేష్ చారి, అనుమూల సుధాకర్ చారి, యాదల పురం వెంకటేస్వర చారి, కురవి మధు, బాలకృష్ణ చారి,వేణు, సింహాద్రి రామానుజ చారి, పుల్లయ్య, నాగేంద్ర చారి, ముది రెడ్డి లక్ష్మ రెడ్డి, వెర్మరెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారి నిహారికకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



**తొవ్వ,కేసముద్రం,మే07:**

కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన మెంచు పద్మ- వెంకన్న గౌడ్ దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిహారికను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు తనకి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిరణ్,కన్నయ్య,కొండేటి కళాధర్,గొడిషాల వెంకన్న,సునీత తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకులో వీడ్కోలు సమావేశం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 07**

రామన్నపేట పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ లోచైతన్య మేడం ఆఫీసర్ నుండి బ్యాంకు మేనేజర్ ప్రమోషన్ సందర్భంగా బుధవారం వీడ్కోలు కార్యక్రమమం బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ నిర్వహించారు. కస్టమర్లకు కెనరా బ్యాంక్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని, భవిష్యత్తులో ఇంకా రామన్నపేట కెనరా బ్యాంకు మంచి పేరు రావాలని కోరారు చైతన్య మేడంకి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు. వారికి తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కర్ణ కంటి వెంకటాచారి లు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీసర్ సందీప్, బ్యాంకు సిబ్బంది,నిరంజన్ రెడ్డి శ్రీధర్, పాపయ్య, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన పంచాయతీ వర్కర్స్ యూనియన్



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 07**

తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండలప్రధాన కార్యదర్శి నకరేకంటి రాము ఆధ్వర్యంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి కి దేశవ్యాప్త సమ్మె సందర్భంగా సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులఅందరిని పర్మనెంట్ చేయాలని,కరోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలి51 వ జీవో రద్దు చేయాలి 60వ జీవప్రకారంగా వేతనాలు ఇవ్వాలని అన్ని రంగాల నుండి దేశవ్యాప్తంగా సమ్మె మే 20 విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలోబొడ్డు రమేష్,కాడ యాదమ్మ, గాదె యాదయ్య, మొలకలపల్లి జయమ్మ, నకరికంటి వసంత, గాదె భారతమ్మ, నకరికంటి ప్రమీల, గాద మంగమ్మ, నకరికంటి ప్రమీల, గాదె మంగమ్మ, జోగు లక్ష్మి, గాదె నరసింహ, మేడి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ కోసమే కాంగ్రెస్

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్

తొవ్వ, నెల్లికుదురు, మే07




దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని కుట్రలను త్రిప్పికొట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం గ్రామ గ్రామాన చేపట్టడం జరిగిందని రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ తెలిపారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, వస్త్రం తండా, దుర్గ భవాని తండా, మదన తుర్తి గ్రామాల్లో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెదల్ల యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో హక్కులను పొందడం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీల లాంటి పారిశ్రామికవేత్తలకు వంత పాడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని బిజెపి తీరుపై మండిపడ్డారు భారతదేశానికి స్వాతంత్రం సాధించిన ఏకైక పార్టీ భారత్ జాతీయ కాంగ్రెస్ అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వల్లే ప్రతి గ్రామంలో 20 సూత్రాల పథకాన్ని అమలు చేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించింది అన్నారు . రాజ్యాంగాన్ని బడా బాబులకు అనుకూలంగా మార్చే కుట్రలను ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మురళి, గుగులోతు రమేష్, కొప్పు జనార్ధన్, ఈసంపల్లి వెంకటేష్, సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల మల్లేశం గౌడ్, నల మాస తోతాద్రి గౌడ్ (శ్రీను వాస్) ఆకుతోట సతీష్, కొప్పు శ్రీనివాస్, గుగులోతు దేవేందర్ నాయక్, రాము నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జెల్ల యాకయ్య, పెరుమాండ్ల శంకర్ గౌడ్, తోట యాకయ్య, జగన్ గౌడ్ నేతలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## నెల్లికుదురులో ఇరువురి రైతుల గడ్డి వాములు దగ్ధం

### పశువుల మేత కోల్పోయామని రైతుల ఆవేదన



**తొవ్వ, నెల్లికుదురు, మే 07**

మండల కేంద్రమైన నెల్లికుదురులో ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ఆగారెడ్డి తన వ్యవసాయ క్షేత్రం వద్ద పశువుల మేత కోసం గడ్డి 200 మోపులతోపాటు మరో 100 మోపులు వేరే రైతు వద్ద కొనుగోలు చేసి వ్యవసాయ క్షేత్రంలో భద్రపరిచారు. ఈ క్రమంలో మధ్యాహ్న సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని గడ్డం దగ్ధమైందని కన్నీటి పర్యంతమయ్యారు. వీటి విలువ సుమారు 50 వేలు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కాటమల్ల వెంకన్న అనే రైతు పంట పొలం వద్ద భద్రపరచిన 200 మోపులు దగ్ధమయ్యాయని, దీని విలువ 30000 ఉంటుందని తెలిపారు. ఇరువురు రైతులు మాట్లాడుతూ పశుగ్రాసం కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని మళ్లీ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందని అందుకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరారు.

## ఎఫ్ఎస్ సిఏ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి: మే 07**

గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవలే మరణించిన ఎఫ్ ఎస్ సి ఎ సభ్యుడు,మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కుటుంబాన్ని ఎఫ్ ఎస్ సి ఏ సంఘ సభ్యులు బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కూతురు కొంతం హర్షిత పేరున ఎఫ్ ఎస్ సి ఏ సంఘము తరుపున రూ.87000/- ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అందచేశారు.భవిష్యత్ లో వారి కుటుంబానికి అన్ని విదాల సహాయ సహకారాలను అందిస్తామని అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు,గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర,యానాల సత్యనారాయణ రెడ్డి,కూర శ్రీనివాస్, బోళ్ల నాగరాజు, వెల్లంకి మురళి, కీర్తి రమేష్,పోలేపాక భిక్షపతి, పబ్బు స్వామి మొదలగువారు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ సి ఏ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి: మే 07**

గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవలే మరణించిన ఎఫ్ ఎస్ సి ఎ సభ్యుడు,మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కుటుంబాన్ని ఎఫ్ ఎస్ సి ఏ సంఘ సభ్యులు బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కూతురు కొంతం హర్షిత పేరున ఎఫ్ ఎస్ సి ఏ సంఘము తరుపున రూ.87000/- ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అందచేశారు.భవిష్యత్ లో వారి కుటుంబానికి అన్ని విదాల సహాయ సహకారాలను అందిస్తామని అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు,గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర,యానాల సత్యనారాయణ రెడ్డి,కూర శ్రీనివాస్, బోళ్ల నాగరాజు, వెల్లంకి మురళి, కీర్తి రమేష్,పోలేపాక భిక్షపతి, పబ్బు స్వామి మొదలగువారు పాల్గొన్నారు.

## మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### ఏఐఎఫ్ టు యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం



**తొవ్వ, నర్సంపేట, ప్రతినిధి, మే07:** అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, మున్సిపల్ కమిషన్ నర్సంపేట వారికి సమ్మె నోటీసు పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐ ఎఫ్టీయూ న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మెడెం మల్లేశం, డిఆర్టియు రాష్ట్ర నాయకులు గోనె యువరాజ్, కొల్లూరు లక్ష్మీనారాయణ, పాలడుగుల రమేష్, సిఐటియు జిల్లా నాయకులు హనుమకొండ శ్రీధర్, ఐ ఎస్ టి యు నాయకులు ఏ రాజేందర్, ఐఎఫ్టియు న్యూ నర్సంపేట పట్టణ నాయకులు బోలెన రమేష్, ఏఐటియుసి నాయకులు మార్త నాగరాజు, బాలకృష్ణ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నర్సంపేట ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

### పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



**తొవ్వ, నర్సంపేట, ప్రతినిధి, మే07:** పహల్గం ఉగ్రదాడికి ప్రతి కారంగా, అక్రమిత కాశ్మీర్ మరియు పాకిస్థాన్లోని ఉగ్రవాద మూలాలైన 9 ఉగ్రవాద శిబిరాలపై భీకర దాడి చేసిన సందర్భంగా ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ చేపట్టిన ఎదురు దాడికి మద్దతు పలుకుతూ భారతీయ జనతా పార్టీ నర్సంపేట తరపున వరంగల్ రోడ్డు చౌరస్తా నుంచి జయలక్ష్మి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు పంచుకుని ఘనంగా నిర్వహించారు. పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టు పెట్టిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ చిటికెన వేలు కూడా తాకలేరు, పాకిస్తాన్ మొత్తం కలిసిన మభారత ప్రధానమంత్రి గారి హయంలో మోడీకి చెప్పుకోవా అన్నారు. వందమందికి పైగా ఉగ్రవాదులను హతం చేసిన ఆపరేషన్ సింధూరలో భాగంగా నరేంద్ర మోడీ కీ, త్రివిధ దళాలకు, ఆర్మీ సైన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాగూర్ రవీందర్ సింగ్, గోలి యుగంధర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి, కొనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్, భూసాని సుదర్శన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాగూర్ విజయ్ సింగ్, వరగంటి రాజకుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి శ్యామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, ఎస్టి మోర్చా నాయకులు బానోతు రాజేందర్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరిరాజేష్, బట్టు మదన్, తండా శ్రీనాథ్, దుమ్మోజి మహేష్, బుర్ర శ్రీకాంత్, పోతురాజు కార్తీక్, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి



**తొవ్వ ,కేసముద్రం, మే 07:** ఏసముద్రం మున్సిపాలిటీ పరిధి ఉప్పరపల్లి రోడ్డులో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ ప్రాంగణంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు దేవాలయ పూజారి భోజనపల్లి సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచ బ్రహ్మ ఆవాహనం, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి విశేష పూజ, జీవ సమాధి జెండా ఆవిష్కరణ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి,తంగెళ్ళపల్లి భాస్కరాచారి, బోగోజు వేణుగోపాల చారి, శ్రీరామోజు జగదీశ్వర చారి, ఆరెందుల ప్రభాకరాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి



**తొవ్వ,కేసముద్రం,మే 07:**

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి ప్రజలను కోరారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బేరువాడ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా,ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ,రాగి జావా,రెండు జతల బట్టలు ఇస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,ప్రైవేటు పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు వాగ్య,కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పనికి ఆహారపథకంలో పాల్గొంటున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి వారిని కోరారు.



# రవితేజ హీరోయిన్‌తో రామ్ డేటింగా..



మాస్ మహరాజా రవితేజ హీరోయిన్ భాగ్య శ్రీ భోర్సే గురించి తెలుగు ప్రేక్షకులకి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది ఈ చిన్నది. మరాఠీ బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే కి తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్నకింగ్ డమ్ , దుల్కర్ సల్మాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కాంత వంటి చిత్రాల్లోనూ నటిస్తున్నారు. దీంతో పాటు మరో రెండు చిత్రాలు ఆమె చేతిలో ఉన్నాయి.ఒకవైపు తన గ్లామర్ తో , మరోవైపు డేటింగ్ రూమర్స్ తో భాగ్యశ్రీ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూ ఉంటుంది. గత కొద్ది రోజులుగా భాగ్య శ్రీ బోర్సే, రామ్ డేటింగ్‌లో ఉన్నారంటూ అనేక ప్రచారాలు జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. వీరిద్దరూ రాపో 22 సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించిందని అనేక ప్రచారాలు జరుగుతున్నా దానిపై క్లారిటీ లేదు. తాజాగా రామ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రాపో 22 సినిమాలో భాగ్య శ్రీ ఫోటోని షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే ! ఈ ఏడాది నీకు ప్రేమ, విజయాలు, సంతోషం దక్కుతాయని ఆశిస్తున్నా. అందుకు నువ్వు అర్హురాలివి. అని రామ్ పోస్ట్ చేశారు .

# న్యూ బిగినింగ్స్ అంటూ అతడి ఫొటో షేర్ చేసిన సమంత

టాలీవుడ్ స్టార్ హీరో సమంత కొన్ని సంవత్సరాల క్రితం నాగ చైతన్య నుండి విడిపోయిన సంగతి తెలిసిందే. ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట ఎవరు ఊహించని విధంగా విడిపోయారు. విడాకుల తర్వాత నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్నా సమంత మాత్రం సింగిల్‌గా ఉంటుంది. ఆ మధ్య మయోసైటిస్ బారిన పడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాలు చేస్తుంది. సమంత నిర్మాతగా కూడా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో శుభం చిత్రం నిర్మించగా, ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది. గత కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. రీసెంట్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోను సమంత పాల్గొంది. అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాలో కొన్ని ఆసక్తికర ఫొటోలు పంచుకుంది. దానికి కామెంట్‌గా చాలా పెద్దదారే దాటి కానీ ఈసారి బలంగా తయారయ్యాను.. ఇక కొత్త ప్రయాణం మొదలైంది.. అంటూ చివరిగా శుభం సినిమా రిలీజ్ డేట్ పెట్టి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ షేర్ చేసింది . అయితే సమంత షేర్ చేసిన ఒక ఫొటోలో ఆమె దర్శకుడు రాజ్ తో కనిపించింది.. గత కొద్దిరోజులుగా వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకుంటారు అన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో సమంత అతనితో ఉన్న ఫొటోలు షేర్ చేయడం అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తుంది. కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు తెగ ప్రచారం నడుస్తుంది. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. అదే విధంగా రాజ్ తెరకెక్కించిన హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఆ సమయంలో వీరి మధ్య పరిచయం మొదలై అది ప్రేమగా మారిందని అంటున్నారు. మరి వీరి రిలేషన్ ఏంటనే దానిపై ఇప్పటి వరకు క్లారిటీ లేదు.

# మెట్ గాలాలో షారుఖ్ మెరుపులు..

## స్పెషల్ ట్రిబ్యూట్ ఇచ్చిన అమూల్



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ ఇటీవల మెట్ గాలా వేడుకలో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు హాజరైన తొలి భారతీయుడిగా షారుఖ్ రికార్డు సృష్టించాడు. అయితే షారుఖ్ మెట్ గాలాలో చేసిన సందడిపై ప్రముఖ డెయిరీ బ్రాండ్ అమూల్ తనదైన శైలిలో స్పెషల్ ట్రిబ్యూట్ ఇచ్చింది. షారుఖ్‌ను ఇండియాస్ బిగ్గెస్ట్ గాలాకార్ అంటూ ప్రశంసిస్తూ ఒక ప్రత్యేక కార్టూన్‌ను రూపొందించింది. అమూల్ రూపొందించిన ఈ కార్టూన్‌లో షారుఖ్ ఖాన్ మెట్ గాలా వేదికపై ఆకర్షణీయంగా నిలబడి ఉండగా, అమూల్ గర్ల్ ఆయనకు వెన్నతో తయారు చేసిన టోపీని అందిస్తున్నట్లుగా చిత్రీకరించారు. ఈ కార్టూన్‌ను అమూల్ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకుంది. ప్రస్తుత ట్రెండ్‌లో ఉన్న విషయాలతో పాటు ప్రముఖ వ్యక్తులపై అమూల్ ఎప్పటికప్పుడు తమదైన చమత్కారంతో కూడిన కార్టూన్‌లను రూపొందిస్తుంటుం ది. ఈసారి మెట్ గాలాలో షారుఖ్ ఖాన్ ప్రత్యేకంగా నిలవడంతో, అమూల్ ఆయనను తమ క్రియేటివ్ ప్రమోషన్‌లో భాగం చేసింది. షారుఖ్ ఖాన్ అభిమానులు ఈ కార్టూన్‌ను విశేషంగా ఆదరిస్తున్నారు. తమ అభిమాన నటుడిని అమూల్ గౌరవించిన తీరు వారికి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ కార్టూన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, మెట్ గాలా అనేది ప్రతి సంవత్సరం న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌లో జరిగే ఒక ప్రతిష్టాత్మక ఫ్యాషన్ వేడుక. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, ఫ్యాషన్ డిజైనర్లు ఈ వేడుకకు హాజరవుతారు. ఈ ఏడాది జరిగిన మెట్ గాలాలో షారుఖ్ ఖాన్ తన ప్రత్యేక శైలితో అందరి దృష్టిని ఆకర్షించారు.



# బుచ్చిబాబు నెక్స్ట్ సినిమా కూడా ఫిక్స్ అయిందా..

సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు తన తొలి సినిమాగా ఉప్పెన అనే చిత్రం చేశాడు. ఈ చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ ఉప్పెన చిత్రంతో బుచ్చిబాబు టాలెంట్ ఏంటో అందరికి అర్థమైంది. చెర్రీ కూడా బుచ్చిబాబు పనితీరుకి ఫిదా అయి ఆయనతో కలిసి ఇప్పుడు పెద్ది అనే చిత్రం చేస్తున్నాడు. ఇటీవల ఈ మూవీ గ్లింప్స్ విడుదల కాగా, ఇది చూసి అంతా అవాక్కయ్యారు. గ్లింప్స్‌తోనే అందరి దృష్టినీ తన వైపు తిప్పుకొన్నాడు. పెద్ది సినిమాతో బుచ్చిబాబు పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకోవడం ఖాయం అంటున్నారు.

ఇక బుచ్చి. 'పెద్ది' తరవాత బుచ్చి ఏం చేయబోతున్నాడు? అనే చర్చ కూడా నడుస్తుంది. ఈ క్రమంలో 'పెద్ది' అయ్యాక మహేష్ బాబుతో బుచ్చిబాబు ఓ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయని ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ నడుస్తుంది. గతంలో బుచ్చిబాబు.. మహేష్ నటించిన వన్ సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. ఆ సమయంలో మహేష్ బాబుతో మంచి సాన్నిహిత్యం ఏర్పడిందట. ఈ క్రమంలో ఉప్పెన తర్వాత ఓ సారి మహేష్ బాబుని కలిసాడట. అప్పుడు మహేష్ బాబు.. 'మంచి కథ ఉంటే చెప్పు, చేద్దాం' అని మాట ఇచ్చాడట. దాంతో మహేష్ కోసం మంచి కథ సిద్ధం చేసే పనిలో బుచ్చి ఉన్నట్టు తెలుస్తుంది. మహేష్ కోసం బుచ్చిబాబు యాక్షన్ డ్రామా సిద్ధం చేసుకుంటున్నాడని, ఇందులో మహేష్‌ని నెక్స్ట్ లెవల్‌లో చూపించే ప్రయత్నాల్లో బుచ్చిబాబు ఉన్నాడని ఫిల్మ్‌నగర్ టాక్.ఇక బుచ్చిబాబు ప్రస్తుతం చేస్తున్న పెద్ది చిత్రం రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా రాసుకున్న ఫిక్షనల్ స్టోరీ అని అంటున్నారు. కోవిడ్ టైమ్‌లోనే ఈ కథ రెడీ చేసుకున్నానని చెప్పిన బుచ్చిబాబు సుకుమార్ వల్లే రామ్ చరణ్‌కు కథ వినిపించే ఛాన్స్ వచ్చిందని అన్నారు.

ఇక టీజర్‌లో సూపర్ సక్సెస్ అయిన క్రికెట్ షాట్ ..ఫైట్ మాస్టర్ నవకాంత్ డిజైన్ చేశారని, క్రెడిట్ అంతా అతనికే దక్కాలన్నారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. నిజానికి 'పెద్ది' ఐడియా ముందుగా ఎన్టీఆర్‌కే చెప్పాడు బుచ్చిబాబు. కాని ఎందుకో కుదరలేదు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

గురువారం 8 మే 2025 పేజీలు 2


## ఇసుక అక్రమ రవాణాలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారా...?

ములుగు జిల్లా నుంచి మొదలు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుకను తరలిస్తున్న అక్రమార్కుల వెనుక ప్రభుత్వ పెద్దలు ఉన్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి , సాక్షత్తు ముఖ్య మంత్రి ఆదేశాలను ఎవరు మాత్రం అమలుచేయకుండా ఉండగలరు అధికారులు ఇసుక అక్రమ రవాణాపై చర్యలు ఉపక్రమిస్తే ఏవో శక్తులు అడ్డుకుంటున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి ఉమ్మడి వరంగల్ ,కరీంనగర్ జిల్లాలకు చెందిన నేతల హస్తం ఉన్నట్టు సమాచారం.



# తల్లి గోదావరిని తవ్వేస్తున్నారు..

## ఇసుక అక్రమ రవాణాలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారా..?

### ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుకాసురుల విధ్వంసం....

### రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లతో ట్రిప్పర్లతో మట్టితో వ్యకాలు



తొవ్వ ,ప్రతినిధి, మే 07:
గోదావరి తీరంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. రేయింబవళ్లు తేడా లేకుండా అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. నిబంధనలకు పాతరేస్తూ.. గోదారి తల్లి గుండెల్లో భారీ యంత్రాలు దింపుతున్నారు. అనుమతుల్లేకుండా నిత్యం వేల లారీలు ట్రాక్టర్లు తో ఇసుకను సరిహద్దులు దాటించేస్తున్నారు. కిలోమీటర్ల మేర లారీలను ట్రాక్టర్లు బారులు తీరుస్తూన్నాయి ..ఒకపక్క సాక్షాత్తు ముఖ్యమంత్రి మంత్రివర్గ సమావేశంలో ప్రకృతి వనరులను చేరబట్టే వారిని చెమడాలు తీస్తామంటూ అనుమతులు లేకుండా ప్రకృతిలో దొరికే ఇసుక ,మట్టి ఇతర ఖనిజ సంపదలను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో అధికారులకు ప్రజాప్రతినిధులు ఆదేశాలు జారీ చేసిన అవి అమలు కావడం లేదు. అధికార పార్టీ నేతలు ప్రజా ప్రతినిధులు సహకారం తో అక్రమ ఇసుక తరలింపు ఎద్దేశ్చగా సాగుతుంది. ఇదే అంశం పై తొవ్వ ప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తే తమకు సంబంధం లేని విషయం గా వారు చెబుతున్నారు తెలంగాణ మినరల్ డేవళూప్మెంట్, జిల్లాల వారీగా భూగర్భ గనులు , రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు . అధికారులు ఉన్న పనిలో మాత్రం సున్నా గా వ్యవహరిస్త్యున్నారు . అసలు ఈ ఇసుకాసురులు అక్రమ తవ్వకాల్ల .. వెనుక ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందని వాదనలు వినిపిస్తున్నాయి.ములుగు జిల్లా మంగపేట మొదలుకొని గోదావరి పరివాహక ప్రాంతాలైన భూపాల్ పల్లి ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాలో వ్యాప్తంగా. ఈ దందా కోనసాగుతుంది ముఖ్యంగా ములుగు జిల్లా మంగపేట లో గోదావరి నది నీరు లేక ఎండిపోవడంతో ఇసుకసురులు అవకాశం గా మారింది


## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుకాసురుల విధ్వంసం....

ఇసుక ఆక్రమ రవాణా చేపట్టే గోదావరి చుట్టూరా ప్రాంతాల్లో మొత్తం ఆదివాసీ గ్రామంలో రాజ్యాంగం లోని నాలుగవ షెడ్యూల్ పరిధిలోకి వస్తుంది ఆచుట్టురా గ్రామాల పరిధిలోని గోదావరి ఇసుక తరలించాలంటే కచ్చితంగా గ్రామా సభ ఆమోదం తెలపాలని పీసా యాక్ట్ ప్రకారం అనుమతులతో వచ్చే ఆదాయం గ్రామా పంచాయతీ కి ఉపయోగపడుతుంది కానీ ఇవేవి లేకుండానే ఇష్టానురీతిలో ఇసుకను తవ్వేస్తున్నారు.



## ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి...

### ప్రకృతి ,ప్రజా సంఘాల డిమాండ్



గోదావరి లో ఇసుక తవ్వేస్తున్న అక్రమర్కులపై చర్యలకు ఉపక్రమించాలని వెంటనే చర్యలు తీసుకోవాలనినదిలో ఇసుకను అక్రమంగా తవ్వడం వల్ల, తాగునీటి ప్రాజెక్టులు, ఇతర నీటి వనరులకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నదిలో ఇసుక తవ్వకాలు చేస్తున్నారని, దీనివల్ల తాగునీటి ప్రాజెక్టులు, ఇతర నీటి వనరులకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది నిర్వాహకులు, తమ పరిధిని దాటి ఇసుక తవ్వకాలు చేస్తున్నారని, నిబంధనలకు పాతర వేస్తున్నారని, గోదావరి నదికి తూట్లు పొడుస్తున్నారనిఆవేదన చెందుతున్నారు . గోదావరి నదిని కాపాడటానికి, అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతికటించాలి

**- బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

**- మే 20న సార్వత్రిక సమ్మెనువిజయవంతం చేయాలి**

**మరిపెడ,మే 07 :**
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొచ్చిన నేపథ్యంలో దానిని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ అఖిలభారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను బంద్ కార్మికులు జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు.మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని బుధవారం సిటీ హమాలీల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు కొండ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్యం లో కార్మికులకు కల్పించిన హక్కులను లేకుండా కాలరాస్తుందని ఉప్పలయ్య కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.గతంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్ల పేరుతో నూతన చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు.ఈ చట్టం ద్వారా కార్మికులకు పోరాడే హక్కు మాట్లాడే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.8 గంటల పని దినాల నుండి 12 గంటల వరకు పెంచిందని దీంతో కార్మికుల శ్రమను దోచుకుని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మికుల ఐక్యతను కోల్పోయే విధంగా కార్మిక సంఘాలపై తప్పుడు అభిప్రాయాలను మోపుతూ కార్మిక సంఘాల పోరాటాలకు విలువ లేకుండా కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిఐటియు భావించిందని పేర్కొన్నారు. దేశంలో



ఉన్న అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా సార్వత్రిక సమ్మెకు సైరన్ మోగిందని ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు ప్రతి ఉద్యోగి ప్రతి శ్రామికుడు పాల్గొని విజయవంతం చేయాలని ఉప్పలయ్య కోరారు.అసంఘటిత రంగ కార్మికులుగా అమాలీలు ఎన్నో ఏళ్ల నుండి పనిచేస్తున్న వారికి నేటి వరకు సరైన గుర్తింపు లేదని ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్ ను కార్మికులకు దక్కకుండా నిధులు దారిమలిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులు సాంఘిటతాంగ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మరిపెడ(బంగ్లా)పట్టణ హమాలి వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు గుగులోతు రాందాస్, నల్లబోయిన సాయిబాబా,కే సైదులు దుండే శ్రీను,పోలబోయిన వీరన్న, ఇస్లావతు రమేష్,గొల్ల బుచ్చిమల్లు, నల్లబోలు రమేష్ తదితరులు ఉన్నారు.

# కూరాకుల యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, మే07 :**
రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన కూరాకుల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, 5 కేజీల ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఆనంతుల కృష్ణ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, చందు రామ్, ఎండీ యూసఫ్ ఎద్దు రమేష్, ఎల్లస్వామి, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, దికొండ సంతోష్, చందు లక్ష్మను,స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు సదా శ్రీనివాస్, దికొండ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




**చిట్యాల మే 7 :**
పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మండలాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. 47 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 47 లక్షల5 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ అండగా ఉందని పేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు



**మరిపెడ,మే07:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహన్ పురం గ్రామంలో శతాధిక వృద్ధురాలు జాగాటి వెంకట నర్సమ్మ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 1925లో జన్మించిన నర్సమ్మకు వెంకటయ్య,వీర స్వామి ఇద్దరు కొడుకులు.ఉపేంద్ర,సత్తెమ్మ కూతుర్లు. ఈ క్రమంలో మనుమలు, మనమరాండ్ల,నాలుగు తరాల కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

# భారతీయ జనతా పార్టీ మండల ఎస్ సి, మోర్చా అధ్యక్షుడు మెరుగు యాకయ్య







**చెన్నారావుపేట మే7 :**
భారతీయ జనతా పార్టీ చెన్నారావు పేట మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా కంధాల చంద్రమౌళి మరియు మండల ఎస్ సీ మోర్చా అధ్యక్షుడు గా మెరుగు యాకయ్యా లా ను ఎన్నుకోవడం జరిగింది.మాకు ఇ బాధ్యతలు రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంట.రవి కుమార్ కి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ మాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా వినియోగిస్తూ మండలములో పార్టీ అభివృద్ధి కి పని చేస్తాము.


# ఐఎంఏ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**వరంగల్ సిటీ, మే 7 :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), వరంగల్ వారి ఆధ్వర్యం లో నగరంలోని ఎంజీఎం ఆసుపత్రి క్యాజువాలిటీ మరియు ఐఎంఎ హాల్ ముందు బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ కె నాగార్జున రెడ్డి మరియు ఎంజీఎం సూపరింటెండెంట్ డా. కె కిషోర్ కుమార్ ఇట్టి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రికి వచ్చే రోగులకు మరియు వరంగల్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చుడము కోసము వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఐఎంఎ వరంగల్ వారు ముందుకు రావడం సంతోషంగా ఉందని డా. కాళీ ప్రసాద్ మరియు డా. విజయచందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమములో ఐఎంఎ ప్రెసిడెంట్ డా. నాగార్జున రెడ్డి, సెక్రటరీ డా. అజిత్ మహమ్మద్, ఫైనాన్స్ సెక్రటరీ డా. శిరీష్ కుమార్, పూర్వ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. కాళీప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ డా. విజయచందర్ రెడ్డి, బిల్డింగ్ కమిటీ చైర్మన్ డా. బందెల మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంఓ డా. శశి కుమార్,డా. ప్రసన్న, డా.ప్రతాప్, డా. శ్రీనివాస్ కమిని తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంట దగ్ధం

**చిట్యాల మే 7 :** మండలంలోని శాంతినగర్ గ్రామంలో బుధవారం మొక్కజొన్న పంట అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. అదే గ్రామానికి చెందిన బాధిత రైతు కత్తుల ఓదెలు తెలిపిన వివరాల ప్రకారం రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఉండబడిన మొక్కజొన్న పంట బుధవారం రోజు 3 గంటల సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపాడు. అప్పు చేసి పంటకు పెట్టుబడి పెట్టి చేతికి అంది వచ్చిన పంట కాలిపోవడంతో ప్రభుత్వం నుండి సాయం అందించాలని అధికారులను కోరారు.




page06

# తొవ్వ

సామాన్యుని అవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి 01 సంచిక 300 గురువారం తేదీ, 08-05-2025




# రైతుల పట్ల ఇంత చిన్న చూపా ..!



■ రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనడం లేదు....

■ రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనడం లేదు

■ పెద్దవంగర మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

తొవ్వ,పాలకుర్తి ,మే 07:
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూస్తుందని అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలుచేయడం లేదని
రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనడం లేదని , నాటి ప్రభుత్వంలో రైతును రాజుల చూస్తే నేడు దుర్భరమైన పరిస్థితిలో వున్నారని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు . గురువారం పెద్దవంగర మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ మంత్రి రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు .రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ పెద్ద బోగస్ అయిందని ఎద్దేవా చేశారు . .ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు పండించిన పంట తడిచి మట్టిపాలవుతుంది.ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల

తరువాయి 7 పేజీ లో

# రాజుల కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మళ్ళీ రిసర్వే చేయాలి -

**వరిపల్లి అనిల్ కుమార్**



తొవ్వ ,ప్రతినిధి ,మే 10:
మహబూబాబాద్ జిల్లా రాజులకొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు గురువారం అయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నిజమైన పేదలకు ఇళ్లు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అనర్హులకి లబ్ధి కలగడమే కాకుండా, ఫైనల్ లిస్ట్‌ను గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపించారు. దీనివల్ల అర్హత ఉన్న నిరు పేద కుటుంబాలు ఈ పథకానికి దూరం అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ అంశంపై వరిపల్లి అనిల్ కుమార్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.డి. వి.పి. గౌతమ్ ఐ.ఏ.ఎస్ ని కలిసి ఫిర్యాదు చేశారు.మా గ్రామంలో తిరిగి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా రిసర్వే చేయాలని అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## రైతుల పట్ల ఇంత చిన్న చూపా ..!

6 పేజీ తరువాయి

వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని వాపోయారు . . నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు . . పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ధాన్యం అమ్మిన డబ్బులు 15- 20 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదన్నారు . ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని . ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదు.టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నది.ఈ సీజన్ ఇప్పటి వరకు 25లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 10.32 లక్షల టన్నుల సన్నాలు, 14.11 లక్షల టన్నుల దొడ్డు వడ్లు ఉన్నాయి.దీని విలువ 515.82 కోట్లు కాగా, ఇప్పటి వరకు చెల్లించింది సున్నా.అంటే బోనస్ ను సున్నా చేసారు.



రైతులను నిండా ముంచుతున్నరు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం జరిగింది.ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ నెలలో చనిపోయిన రైతులకు రైతు బీమా రాలేదు. వెంటనే రైతు బీమా డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో వెంటనే పంట నష్టం అంచనా వేయాలి.నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . .

## జై ఝాన్సమ్మ' జై యశస్వినమ్మ,....

**కుమారుడి నాలుగు నెలల శుభవేళలో నేతపై అభిమానాన్ని చాటిన కాంగ్రెస్ యువ నాయకుడు సందీప్..**



తొవ్వ ,ప్రతినిధి ,మే 07: పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడిగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న తీగల సందీప్ తన కుమారుడి నాలుగు నెలల పుట్టినరోజు సందర్భంగా, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రెడ్డిల పై తన అభిమానాన్ని వినూత్నంగా వ్యక్తీకరించారు..తన చిన్నారి పుట్టిన నాలుగు నెలల వేడుకను ప్రత్యేకంగా నిర్వహించిన సందీప్, ఓ తెల్లటి ఫ్లాట్‌పై పప్పులతో రూపొందించిన "జై ఝాన్సమ్మ" "జై యశస్వినమ్మ" అనే అక్షరాలతో అలంకరించి, బాబు పక్కనే "4" అంకెను ఏర్పరిచారు. పక్కన పచ్చి గడ్డి, వేరుశెనగలు, దివి ఆకులతో రైతు జీవన శైలిని ప్రతిబింబించేలా బాబును సంప్రదాయ దుస్తుల్లో పడుకోబెట్టరు ఈ సందర్భంగా సందీప్ పంపిన సందేశంలో,"మా బాబు పుట్టిన నేటికి 4 నెలలు పూర్తయ్యాయి... తమరు అంటే అభిమానం... అమ్మ బాబు ని ఆశీర్వదించండి అమ్మ..." అంటూ భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు.

## రికార్డులు నమోదు చేయని డీలర్ల పై చర్యలు తప్పవు....

**జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల**



**తొవ్వ,కేసముద్రం,మే 07:** జిల్లా వ్యవసాయ అధికారిని ఎం.విజయనిర్మల,మండల వ్యవసాధికారి కేసముద్రం బి. వెంకన్నతో కలిసి కేసముద్రం మండలంలోని పలు ఎరువులు,విత్తనాలు దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలరు విధిగా ఎరువుల రిజిస్టర్,పిఓఎస్ స్టాక్ బ్యాలెన్స్ మరియు గోదం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని కోరారు.ఎరువులకు సంబంధించిన కంపెనీ ఓ ఫామ్ లు తప్పనిసరిగా,ఎరువుల లైసెన్స్ యందు నమోదు చేసుకోవాలని సూచించారు.ఎరువులకు సంబంధించిన బిల్ బుక్కులు,స్టాక్ రిజిస్టర్లు,ఇన్వాయిస్లు స్టాక్ బోర్డు,విధిగా మెయింటైన్ చేయాలని వారు సూచించారు.విత్తనాల మరియు ఎరువుల,నిలువలను ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారి కి తెలియజేయాలని సూచించారు.అలా చేయని పక్షంలో ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం,విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.విత్తనాలకు సంబంధించి,ప్రతి డీలరు కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను మెయింటైన్ చేయాలని సూచించారు.ఎండలు ఎక్కువగా కొడుతున్నందున, 100 మిల్లీమీటర్ల వర్షపాతం, రెండుసార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విక్రయించాలని సూచించారూ.రైతులు తొందరపడి ఎండలు అధికంగా ఉన్నప్పుడు పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేసినట్లయితే,జెన్యూ స్వచ్ఛత మరియు జర్మినేషన్ దెబ్బతిని,దిగుబడి మరియు మొలక శాతం తగ్గే అవకాశం ఉంది కాబట్టి,వంద మిల్లీమీటర్ల వర్షపాతం రెండు సార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల ఎరువుల యజమానులు మరియు మండల వ్యవసాధికారి కేసముద్రం బి.వెంకన్న పాల్గొన్నారు.2